


## అన్య కులస్తులు, మతస్తులు మా వృత్తిని నిర్వహిస్తూ మా కడుపు కొడుతున్నరు

- నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు మండిపాటు
- సిద్దిపేట లో నాయీ బ్రాహ్మణుల ర్యాలీ

సిద్దిపేట పవర్:

అన్య కులస్తులు, మతస్తులు మా వృత్తిని నిర్వహిస్తూ మా కడుపు కొడుతున్నారని నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కొత్వల్ కిషన్ నాయి, న్యూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జనగామ సతీష్ నాయి మండి పడ్డారు. నాయి బ్రాహ్మణ కులవృత్తిపై జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ సిద్దిపేట పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం, న్యూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేట హైస్కూల్ గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీకి నాయి బ్రాహ్మణులు స్వచ్ఛందంగా షాపులను బంద్ చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్య కులస్తులు, మతస్తులు మా వృత్తిని నిర్వహిస్తూ మా కడుపు కొడుతున్నారని, వారి వృత్తిని వారి కొనసాగించుకోనేల జీవోను ఇవ్వాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి నాయి బ్రాహ్మణునికి వృత్తి పించన్, హెల్త్ కార్డు, ప్రమాద బీమాతో పాటు గుర్తింపు పొందిన దేవాలయాల్లో పనిచేస్తున్న వారిని పేర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. క్షౌరశాలల విధ్యుత్తుకు బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని నాయిబ్రహ్మణులు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ యాదనరేందర్, వేముల కుమర్, ఇరు సంఘాల ప్రధాన కార్యదర్శులు ముత్యాల బాలకృష్ణ కొండ గణేష్ కోశాధికారులు కొత్వాల్ శ్రీనివాస్ మిరుదొడ్డి రాజు ఉపాధ్యక్షులు కొత్వాల్ శంకర్ అల్మాజిపురం వెంకటేశం కలకుంట్ల రాజు సహాయ కార్యదర్శులు కొత్వాల్ నాగరాజు కొండూరు కళ్యాణ్, సతీష్, రెండు సంఘాల కార్యవర్గ, సర్వ సభ్యులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

- తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు వంగ గాలి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు మిట్టపల్లి స్వరూపరాణి

**సిద్దిపేట, ఆగస్టు 23:** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల్లోపే నెరవేర్చాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు వంగ గాలి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు మిట్టపల్లి స్వరూపరాణి డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం తెలంగాణ ఉద్యమకారులు జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం జరగాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసులు ఎత్తివేయాలి. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారులకు గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. ఉద్యమకారులకు 250 గజాలు స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు ప్రతినెల 30 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారుల కుటుంబాలకు హెల్త్ కార్డులు, ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధన్యత ఇవ్వాలని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో 2 శాతం రిజర్వేషన్లు ఉద్యమ కారులకు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సాంస్కృతిక పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చెన్నోజు సుదర్శన్, వాసంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పల్లె భారతి, కావేరి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## వినాయక మండపాల నిర్వహకులతో కోఆర్డినేషన్ మీటింగ్

సికింద్రాబాద్, ఆగస్టు 23 (సిద్దిపేట పవర్)

రాబోవు వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి గణేశ్ మండపాల నిర్వాహకులతో కో ఆర్డినేషన్ మీటింగ్ ను వారాసిగూడ పీఎస్ లో నిర్వహించారు. గణేషుడి పండుగ వేడుకలను ఆనందోత్సవాలు, భక్తి భావంతో నిర్వహించాలని, నిబంధనాలను పాటించాలని కోరారు. డీజేలకు అనుమతి లేదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో సహకరించాలని కోరారు. ఎస్ఐ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు




# ఆకాశమే హద్దుగా... సేవే పరమావధిగా..






- అనాధలకు అండగా స్కై ఫౌండేషన్
- పదమూడు సంవత్సరాలు,.. నాలుగు జిల్లాలు..
- 1400 లకు పైగా సేవ కార్యక్రమాలు

**సికింద్రాబాద్, ఆగస్ట్ 23 ( సిద్దిపేట పవర్ ):** ఆకలిబాధతో విలవిలలాడే అనాధలకు తోచిన సహాయం అందించాలనే సామజిక స్పృహతో ఏర్పడ్డ స్కై ఫౌండేషన్... అదే స్పూర్తితో ప్రారంభం మొదలు నేటి వరకు నిర్విరామంగా 13 ఏండ్ల పాటు నిరంతర సేవలు కొనసాగిస్తుంది... స్కై ఫౌండేషన్ ఇప్పటివరకు పద్నాలుగు వందలకు పైగా సేవ కార్యక్రమాలు నిర్వహించి, ఆందరికి ఆదర్శంగా నిలుస్తోంది..డాక్టర్ వై.సంజీవ్ కుమార్ గత 13ఏండ్ల క్రితం 2012 లో సికింద్రాబాద్ పద్మారావునగర్ లో ప్రారంభించబడిన ఈ సేవా కార్యక్రమాలు రాష్ట్రంలోని హైదరాబాద్, జనగాం,యాదాద్రి-భువనగిరి, మల్కాజిగిరి మేడ్చల్ నాలుగు జిల్లాల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు వివిద రకాల 1400 కు పైగా సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో ఫౌండేషన్ నిర్వాహకులు సంజీవ్ కుమార్ , పావనితో పాటు వాలంటీర్లు పాల్గొంటున్నారు.

### స్కై కి బీజం పడింది...ఇక్కడే..

ఒకానొక్క సమయంలో ఆర్థికంగా సామాజికంగా బాగా ఉన్నతంగా ఉన్న పరిస్థితులలో కొందరు స్నేహితులు చేసిన ఆర్థిక మోసానికి అన్ని కోల్పోయిన డా.సంజీవ్ కుమార్ ఇబ్బందుల్లో పడ్డాడు. ఆ సమయంలో ఆదరించే వాళ్ళు ఎవ్వరు కనిపించలేదు, తను నా అనుకున్న వాళ్ళే ఆర్థికస్థితిని బట్టి దరి చేరనీయకపోవడంతో పాటు . తినడానికి కూడ కష్టాలు పడ్డారు.ఈక్రమంలో ఆయన అనేక కష్టాలు ఎదుర్కొన్నాడు. . సమాజం డబ్బులు ఉంటేనే చేర దీస్తుంది, అక్కున చేర్చుకుంటుంది అనే విషయం జ్ఞానోదయం అయింది, అన్ని ఉన్న తనకే ఇలాంటి పరిస్థితి వచ్చింది మరి రోడ్ల మీద ఫుట్ పాత్ ల మీద జీవనం సాగిస్తున్న వారి ఆనాధలు, నిరాశ్రయుల పరిస్థితి ఏమిటి అనే ఆలోచన మదిలో తలెత్తింది.. ఎప్పటికైనా ఆర్థికంగా నిలదొక్కుకున్నాక ఈ అనాధలకు, , అభాగ్యులకు ఎంతో కొంత సాయం అందించాలి అనే నిర్ణయాన్ని తీసుకొన్నాడు, ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నం కొనసాగించి అంచెలంచెలుగా పర్వాలేదు అనే స్థితికి చేరుకొని, స్వంత ఆన్ లైన్ కన్సల్టెన్సీ వ్యాపారం ప్రారంభించాడు, ముందుగా అనుకున్న నిర్ణయం ప్రకారం స్కై ఫౌండేషన్ అనే స్వచ్చంద సంస్థను స్థాపించి నిర్విరామంగా ఎన్నో విభిన్న సేవ కార్యక్రమాలను కొనసాగిస్తువస్తున్నాడు.స్కైఫౌండేషన్ ఆధ్వర్యంలో సిటీలోని పలు ప్రధాన రహదారు పక్కన దుర్భర జీవనం సాగిస్తున అనాధలకు, నిరాశ్రయులకు ఆహారం, బట్టలు, ఔషదాలు నిత్యం అందిస్తున్నాడు. ముఖ్యమైన ఉగాది, రాఖీ పౌర్ణమి, దీపావళి, క్రిస్మస్, ఇతర అన్ని పండుగలను సిటీలోని పలు చోట్ల రోడ్డు పక్కన ఉంటే ఫుట్ పాత్ వాళ్ళతో జరుపుకుంటున్నారు. ఇవే కాకుండా వివిధ కార్యక్రమాల మీద అవగహన కార్యక్రమాలు కొనసాగిస్తూ, గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవాలను ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించి చిన్నారులకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు, ఆట వస్తువులు, నోట్ పుస్తకాలూ, వివిధ స్టేషనరీ ఐటమ్స్ అందిస్తున్నారు, పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు, మనిషి శ్వాస ఆ పచ్చని చెట్ల గాలి, అలాంటి చెట్లను పెంపొందించాలి అనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం హరిత హారం నిర్వహిస్తూ, ప్రతి ఎండాకాలంలో బట్టర్ మిల్క్, అంబలి పంపిణి చేస్తున్నారు.

రోడ్ల మీద అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్సు కన్నా స్థానిక పోలీస్ శాఖ ప్రమాద స్థలానికి ముందుగా చేరుకుంటున్నారు, వాళ్ళ వద్ద ప్రథమ చికిత్స కిట్ ఉంటే ప్రమాద నివారణ చేసే అవకాశం ఉంటుంది, అలానే ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు ఆటలు ఆడే సమయంలో, ఏదైనా ప్రమాదం జరిగి గాయాలపాలవుతే వాళ్లకు ప్రథమ చికిత్స అందించే విధంగా మెడికల్ కిట్స్ ను తయారు చేసి పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు, ప్రభుత్వ పాఠశాలకు అందిస్తారు. . ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం, ఉపాధ్యాయుల దినోత్సవం, ఫోటోగ్రాఫర్స్ డే నిర్వహించి అవార్డ్స్ అందించి వాళ్ళను ఘనంగా సత్కరిస్తారు. కరోనా సమయంలో మొదటి లాక్ డౌన్ & రెండవ లాక్ డౌన్ ఉన్నన్ని రోజులు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, మూగ జంతువులకు సైతం ఆహారాన్ని అందించడం , నిరుపేదలలకు నిత్యావసర సరుకులు అందించడం, ఇబ్బందులో ఉన్న సినీపరిశ్రమ కార్మికులకు నిత్యావసర సరుకులు అందించడం లాంటి ఎన్నో విభిన్న సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూ, అనారోగ్యంతో ఉండే మూగ జీవాలను చేరదీసి వాటిని రక్షించి సంరక్షించడం లాంటి పనులు చేస్తున్నారు, సమాజంలో సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు సూచనలను, సలహాలు అందిస్తూ ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తున్నారు.

**స్కై ఫౌండేషన్ సాధించిన వ్యాక్సిన్ విజయం :**

కరోనా వ్యాక్సిన్ వచ్చినప్పుడు ప్రతి ఒక్కరిది ఆధార్ కార్డు నెంబర్ ఎంటర్ చేసాక, మొబైల్ కి ఓటీపీ వస్తేనే వ్యాక్సిన్ వేశారు. మరి రోడ్ల పక్కన ఉండే ఆనాధలు, నిరాశ్రయులకు ఆధార్ కార్డు, మొబైల్ ఉండదు మరి వీరికి వ్యాక్సిన్ వేయించడం ఎలా అనే ఆలోచన వ్యాక్సిన్ వచ్చింది అనే వార్త వచ్చినప్పటినుంచీ సంఘర్షణ మొదలైంది.. ఈ ఆనాధలు, నిరాశ్రయులకు వ్యాక్సిన్ వేయించాలి అని అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక రకాలుగా విజ్ఞప్తులు చేస్తూ, అనేక మార్గాలలో సూచనలు, సలహాలు ఇస్తూ చివరికి విజయం సాధించడం జరిగింది. దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఆధార్ కార్డు, మొబైల్ లేకుండా వ్యాక్సిన్ వేయించిన మొట్టమొదటి సంస్థ స్కై ఫౌండేషన్ చరిత్రపుటల్లో నిలిచిపోయింది.

### ఆశ్రమం నిర్మాణమే లక్ష్యంగా...

ఆశ్రమం నిర్మించి చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి అనాథను చేరదీయాలి అనేది నా లక్ష్యం.., వారికి వసతి కల్పించాలి.., ఆహారం, దుస్తులు, ఔషదాలు అందించాలి. కుటీర పరిశ్రమలు స్థాపించి వాళ్ళు బ్రతకడానికి వాళ్లకు తోచిన పనిలో ప్రావీణ్యం కల్పించి, వాళ్ళ జీవితాలు వాళ్ళు బ్రతికేలా మలచాలి. వాళ్ళ జీవితాలకు సమాజంలో గుర్తింపు రావాలి అనే సంకల్పంతో ఈ సంజీవ్ కుమార్ కొనసాగుతున్నారు. రోడ్లపై అనాధలు, సంచార జాతులు, నిరాశ్రయులందరిని ఆశ్రమంలో చేర్పిస్తే రాష్ట రాజధాని రోడ్ల పక్కన యాచకులు ఎవరు కూడ కనిపించరు. దాంతో రాష్ట రాజధాని బెగ్గర్స్ ఫ్రీ సిటీ గా మారుతుంది. తద్వార హైదరాబాద్ ప్రపంచపటంలో ఓ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంటుందనడంలో సందేహం లేదు....

–డా.వై.సంజీవ్ కుమార్, ప్రెసిడెంట్ స్కై ఫౌండేషన్




### నా సగ జీతం సేవా కార్యక్రమాలకే..

ఆకలితో ఉన్న వారికి తోచిన సహాయం చేయాలి అనే ఆలోచనతో స్కై ఫౌండేషన్ లో బాగస్వామ్యమయ్యి సేవలు అందిస్తున్నాను, నేను చేసే ప్రైవేట్ ఉద్యోగం ద్వారా వచ్చే వేతనంలో సగభాగం సేవ కార్యక్రమాలకే వినియోగిస్తున్నాను. సమాజానికి నావంతు సహాయం అందించడం సంతృప్తిగా ఉంది.

- ఓ.పావని, వైస్ ప్రెసిడెంట్ , స్కై...




## పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి

- ₹ 29,375/- వేల రూపాయలు
- 05 మొబైల్ ఫోన్లు,
- 04 మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నారు

**దుబ్బాక .సిద్దిపేట పవర్ న్యూస్ అక్బర్ పేట భూంపల్లి ఆగస్టు 23 ప్రతినిధి :** భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, భూంపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఐదుగురి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు, మరియు ఇద్దరు పారిపోయినారు, అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 29,375/ రూపాయలు, 045 మొబైల్ ఫోన్లు,04 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. భూంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు పాతూరి శ్రీనివాస్ తండ్రి రాజాగౌడ్ నివాసం భూంపల్లి పట్టి రాకేష్ పంది రాజయ్య నివాసం రుద్రారం కుని ప్రభాకర్ తండ్రి మల్లేశం నివాసం రుద్రారం చిట్యాల రాజిరెడ్డి తండ్రి నర్సారెడ్డి నివాసం రుద్రారం టేకులపల్లి శ్రీనివాస్ తండ్రి యాదగిరి రెడ్డి నివాసం తాళ్లపల్లి పరారీలో ఉన్నవారు గోపరి పెంటయ్య నివాసం వెంకటాపూర్ గోపరి యాదగిరి తండ్రి కిష్టయ్య నివాసం తాళ్లపల్లి ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



## కంటోన్మెంట్ అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు..

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

సికింద్రాబాద్, ఆగస్ట్ 23 (సిద్దిపేట పవర్) :

కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. శనివారం వార్డు 3 మడ్ ఫోర్ట్ కంటోన్మెంట్ క్వార్టర్స్ ఏరియాలోని బస్తీ వాసుల నీటి ఎద్దడిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో ఎమ్మెల్యే శ్రీ గణేష్ నూతన బోర్ వెల్ వేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ తో పాటు కలసి పాల్గొని బోర్ వెల్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని, రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి మంచినీటి వసతికి కూడా ఇబ్బందులు పడుతున్న ఈ కాలనీవాసులు సమస్యను నా దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తీసుకువచ్చామన్నారు. మొదటగా మంచినీటి సమస్య, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి కృషి చేస్తున్నానని, దీనికి అందరూ సహకరించాలన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

